RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను


తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 34 పేజీలు: 04 శనివారం 19 జూలై 2025

## తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలే...



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావాలనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని దుయ్యబట్టారు. వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.



## చర్చకు కొడంగల్ కోటకు రమ్మంటావా

మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి కి మరో సవాల్ విసిరారు. సవాల్ విసిరి పారిపోయిన రేవంత్ అని, చర్చకు తాను ఎక్కడి రావడానికి అయినా సిద్ధం అని, కొడంగల్ కోటకు రమ్మంటావా అంటూ ఛాలెంజ్ చేశారు. తేప్పు చేయలేదు కాబట్టి గట్టిగామాట్లాడుతున్నామని పేర్కొన్నారు. అసెంబ్లీలో చర్చిద్దామంటున్నారు అయితే అక్కడ మా మైక్ కట్ చేయకుండా ఉంటే చర్చకు సిద్ధమని తెలిపారు.

## నీటమునిగిన ప్యాట్నీ, పైగా కాలనీలు..

### రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



మన సాక్షి గొంతుక డెస్క్ ప్యాట్నీ నాలా పరిధిలో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బందితో పాటు.. మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు కూడా రంగంలో దిగి సహాయక చర్యల్లో నిమ గ్నమయ్యాయయి.

## ఒక్క సీటు రానివ్వను

మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ‘గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదని నేను స్పష్టంగా చెప్పాను. ఆ మాటను నిజం చేశాం. ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో కూడా అదే తత్వం కొనసాగుతుంది. బీఆర్ఎస్‌కు ఖమ్మం జిల్లాలో ఒక్కటంటే ఒక్క సీటు కూడా రావడం లేదు’ అని ధీమాగా ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలతో ఖమ్మం జిల్లాలో రాజకీయ వేడి మరింత పెరిగింది.



## భారత కూటమి నుండి ఆప్ దూరం



మన సాక్షి గొంతుక డెస్క్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా అలయన్స్‌తో ఉన్న అన్ని సంబంధాలను పూర్తిగా తెంచుకుందిఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు సంజయ్ సింగ్ తమ పార్టీ ఇండియా అలయన్స్ సమావేశాలకు హాజరు కాదని స్పష్టం చేశారు.

## ఫిష్ వెంకట్ కన్నుమూత

మనసాక్షిగొంతుకడెస్క్టాలీవుడ్లోతీవ్రవిషాదంనెల కొంది.ప్రముఖటాలీవుడ్నటుడు, కమెడియన్ఫిష్ వెంకట్(53)కన్నుమూశారు. కొద్దిరోజులక్రితమేఓ ప్రైవేట్ ఆస్పత్రిలోచేరినఆయనకోలుకోలేక తుదిశ్వాస విడిచారు . కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరారు . ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు , అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు . పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఫిష్ వెంకట్ చికిత్సకు ఆర్థికసాయం అందించారు.






## 2034 లో నేనే సీఎం:

మన సాక్షి గొంతుక డెస్క్ 2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ (తాను) సీఎంగా ఉంటాడు. కేసీఆర్.. ఈ విషయాన్ని డైరీలోనో.. నీ గుండెలపైనో రాసుకో’ అని సవాల్ విసిరారు. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతానని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ‘ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందల కోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం’ అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు.



## గద్వాల జిల్లాకి విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ


మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతిని ధి జూలై 18
విజయభాస్కర్‌మన హక్కుల సాధనకై గద్వాలకు విచ్చేస్తున్నారు జోగులాంబ జిల్లాలోని ప్రతి దివంగుడు పాల్గొని సభను విజయవంతం చేయడానికి జిల్లాలోని దివ్యాంగుల సేవా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు చంటి కోరడం జరిగింది సభా ప్రాంగణం అనంత ఫంక్షన్ హాల్ చింతలపేట దగ్గర ఈ కార్యక్రమంలో జిల్లా సేవా సంఘం నాయకులు జయంతుడు . కొండపల్లి కృష్ణ, సతీష్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





## వికలాంగుల పెళ్లి కానుక రూపాయలు 2లక్షలకు పెంచండి...

ఖిల్లా ఘనపూర్ మండల్ జూలై, 18 ( మన సాక్షి గొంతు క ):ప్రభుత్వం అందజేస్తున్న వికలాంగుల. పెళ్లి కనుక ప్రోత్సాహకాన్ని లక్ష రూపాయలనుండి 2 లక్షలకు పెంచాలని మలక్‌పేట్ లోని వికలాంగుల సంక్షేమ భవన్ లో తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య గారిని శాఖ కమిషనర్ శ్రీమతి శైలజ గారిని వికలాంగుల హక్కులజాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి ఇండియా ప్రతి నిధి బృందం జాతీయ అధ్యక్షులు తడుం రాజేందర్ గారు స్పైనల్ కార్డు ఇంజురీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ షఫీ అహ్మద్ గారు ఎన్ పి ఆర్డి ఇండియా రాష్ట్ర అధ్యక్షులు డైసం పల్లి మల్లికార్జున్ గారు రాష్ట్ర నాయకులు శఖాలి చాన్హా గారు మన్నే పోచయ్య గారు మహశ్వర్ లు కలిసి మెమో రాండం సమర్పించి విజ్ఞప్తి చేశారు.ప్రత్యేకంగా భార్య భర్త వికలాంగులైన కుటుంబాలు పెళ్లి అనంతరం ఆర్థికంగా కష్టాలు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే పెళ్లి ప్రోత్సాహ కనుక వారి ఆర్థిక బలానికి ఎంతో తోడ్పాటు నందిస్తుందని ఆర్థిక భద్రత పెరుగు తుందని స్వయం ఉపాధి అవకాశం పెరుగుతుందని వివరించారు, ఈ ప్రోత్సాహకాన్ని రూపాయలు లక్ష నుండి రెండు లక్షలకు పెంచాలని సంస్థ చైర్మన్ వీరయ్య గారు మంత్రి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి వికలాంగులైన భార్య భర్త కుటుంబాలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.



## పెద్దపులినాగారం గ్రామంలో.. గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పణ

పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మరియు మాజీ సర్పంచ్ బండారి.లావణ్యలింగం ముదిరాజ్, గ్రామదేవతలకు పట్టువస్త్రాలు సమర్పణ

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్, మరియు మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో.. గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పణ ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావలి దశరథ, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ పల్లాటి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కుందే.కిష్టయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక సమితి అధ్యక్షులు పల్లాటి నరేష్, గుండమోని పర్వతాలు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్, మాజీ వార్డ్ మెంబర్ గాజులపల్లి నరసింహ, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్, కుందే కుమార్, పల్లాటి అశోక్ మాజీ వార్డ్ మెంబర్, మాజీ వార్డు మెంబర్ బూరుల రాజు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ఏకమని శ్రీశైలం, అమీర్పేట్ లక్ష్మణ్, బండారి శేఖర్ ముదిరాజ్, గణపురం నరసింహ, యాదగిరి నరసింహ, యాదగిరి లక్ష్మణ్, పార్టీలకు అతీతంగా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఖిల్లా మైసమ్మ దేవాలయం ఆవరణంలో ఏర్పాట్లను పరిశీలించిన దేప భాస్కర్ రెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %c% టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి బి అనంతరం వచ్చే ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడానికి మంత్రి సీతక్క విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%c% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మరియు చైతన్యపురి పోలీస్ స్టేషన్ సిఐ మరియు ఎస్ఐ తదితరులు....ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. బోనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై ఆ దేవతల దీవెనలు మెండుగా ఉండాలని అన్నారు ..



## మైనింగ్ ఏడి ని సస్పెండ్ చేయాలి:

### ఏ పరంజ్యోతి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జూలై 18 విజయభాస్కర్‌జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ పరంజ్యోతి విలేకరులతో మాట్లాడుతూ రాజోలి వడ్డేపల్లి ఐజ మండలాలలో అక్రమంగా ఇసుక రవాణా హైదరాబాద్ పట్టణానికి రవాణా జరుగుతున్నది ఇక్కడ ఉన్నటువంటి జిల్లా ఏడి మైనింగ్ అధికారి పట్టించుకోవడంలేదని ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత చాలా ఉందని ఇక్కడేమో ప్రభుత్వము ప్రకటించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ఇవ్వడం లేదు తుంగభద్ర కృష్ణ నదులు ఉన్నప్పటికీ ఇసుకకు చాలా ఇబ్బంది పడుతున్నారు అక్రమంగా తుమ్మిళ్ల దగ్గర ఉన్నటువంటి రిచ్ నుంచి రాత్రి వేళలో అక్రమంగా హైదరాబాద్ కు ఇసుకను తరలిస్తున్నారు కాబట్టి ఈ విషయమై కలెక్టర్ స్పందించి వెంటనే జిల్లా మైనింగ్ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తుమ్మిళ్ల రీచ్ దగ్గర ఉన్నటువంటి ఇసుకను వెంటనే లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ కుల వృతిరేక పోరాట సమితి ద్వారా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాజోలి మండలం కార్యదర్శి ఏ కుమార్ పైపాడు సత్య రాముడు తదితరులు పాల్గొన్నారు



## బలవంతుల సదయ్య కుటుంబాన్ని పరామర్శించిన విజయ్ చందర్ రెడ్డి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 18 హైదరాబాద్ పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలం బిజెపి మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు తండ్రి బలవంతుల సదయ్య ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి డా. సిరంగి సంతోష్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి,మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,దామెర మండలం అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్,ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ , బీజేవైఎం నాయకులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య ,మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్య ,రవ్వ శివప్రసాద్ మండల కార్యదర్శి వజ్ర రవి కుమార్, పోగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


## ప్రమాదకరంగా మారిన ప్రధాన రోడ్డు పై కల్వర్టు లు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 18 జులై మన సాక్షి గొంతుక: (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి అయిన గొల్లపెల్లి జగిత్యాల రోడ్డు ఆనుకుని ఉన్న కల్వర్టు ఇప్పుడు ప్రమాదకరంగా మారాయి.40 సంవత్సరాల కిందటి నిర్మించిన ఈ కల్వర్టులు అప్పటి రహదారిని అనుగుణంగా నిర్మించబడ్డాయి అయితే ఇప్పుడు రోడ్డుపై నిత్యం వేలాది భారీ నుండి అతి భారీ వాహనాలు రాకపోకలు ప్రయాణంల వలన ఇరుకుగా అవ్వటం ప్రమాదకరంగా మారాయని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ నగర్ కాలనీలో సమీపంలో ప్రధాన రోడ్డును ఆనుకొని ఉన్న మూలమలుపు వద్ద వున్నా ఈ స్లాబ్ కల్వర్టు 03 వెంట్స్ 1.0 యం క్యా కల్వర్ట్ నెంబర్ గలదు ఇక్కడా ప్రమాదాలు జరిగాయిని పలు ఆరోపణలు వేక్తం చేస్తున్నారు. నల్లగుట్ట సమీపంలో వద్ద వున్నా ఎస్సారెస్పీ కెనాల్ పై వున్నా కల్వర్టు కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో రాత్రిపూట వాహనదారులు కనిపించకపోగా ప్రమాదాలు జరుగుతున్నా సంగతి తెలిసిందే ప్రమాదం జరుగుతనేగాని అధికారులు స్పందిస్తారా అన్ని బాటసారులు వాపోతున్నారు. కల్వర్టులు వచ్చిందంటే ద్విచక్ర వాహనదారులు అమ్మో కల్వర్టు అనే జంకుతున్నారుఇప్పటికైనా అధికారులు వాహనాల రాకపోకలను పరిగణలోకి తీసుకొని ఈ కల్వర్టుల కొత్త నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.









## సదయ్య మృతి బాధాకరం పగడాల కాళీ ప్రసాద్ రావు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 18 హైదరాబాద్ పరకాల నియోజకవర్గం బీజేపీ ఆత్మకూర్ మండల మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు నాన్న బలవంతుల సదయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య ,మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్య .రవ్వ శివప్రసాద్ మండల కార్యదర్శి వజ్ర రవి కుమార్ మాజీ ఎంపీటీసీలు మాసగాని శంకర్ భయ్యా రమరాజు.బూత్ అధ్యక్షులు వేముల సురేష్ ఇలాసరపు రత్నాకర్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డీ లేని రుణాలు అందరికీ అందించాలి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని.. కందుకూరు మండలంలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి"రంగారెడ్డి జిల్లాలో వడ్డీ లేని రుణాల పేరుతో 16 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం, మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మరియు మహేశ్వరం మండలాలకు చెరో కోటి రూపాయల వడ్డీ రహిత రుణాలను విడుదల చేసినట్టు చెప్పారు."అట్టి సంఘాలకు రెండు కోట్ల చెక్కులను మహేశ్వరం కందుకూరు సంఘాలకు చెక్కులను అందజేశారు కానీ గత ఐదేళ్లుగా వడ్డీ వసూలు చేసి, కేవలం రెండు సంవత్సరాల వడ్డీ లేని రుణాలను ప్రజలకు అందించడం భావ్యం కాదని మిగతా మూడు సంవత్సరాల వడ్డీ లేని రుణాలు కూడా తక్షణమే అందించాలని అని డిమాండ్ చేశారు.తదుపరి, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మండిపడ్డ సబిత "కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న మాట ఏమైంది? ఒక్కరినైనా కోటీశ్వరురాలిని చేశారా? అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారు" అంటూ తీవ్రంగా విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీగా పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025



## గాయత్రి గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఎరువులు పురుగు మందుల దుకాణాలను ప్రారంభించారు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్ గ్రామంలో ఇందిరా మహిళా సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గాయత్రి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,డీఆర్డీఓ శేషాద్రి,జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి-నర్సింలు ఆవునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల నవీన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఆవునూరు ప్రజలు రైతులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కొలాన్ గూడా లో.. భారీ వర్షం

### దాదాపు 4 గంటల పాటు భారీ వర్షం రోడ్లన్నీ జలమయం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండలం కోలాన్ గూడా గ్రామంలో.. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.. దాదాపు నాలుగు గంటల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం. ఈ యొక్క వర్షం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు మరోవైపు గ్రామంలో ఉన్న.. పురాతనమైన ఇండ్లు కూలిపోయే అవకాశం ఉందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా సురక్షితమైన ప్రాంతాలకు చేరుకోవాలని కోరుకుంటున్నారు.. కందుకూరు మండల కేంద్రంలోని భారీ వర్షం మొట్టమొదటిసారిగా పడటం రైతన్నలకు ఒక పండుగ వాతావరణంగా మారింది అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి.. ప్రాతనమైన ఇండ్లలోకి వాటర్ రావడంతో సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు



## బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో జరిగిన ఆషాడమాసం అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల కష్టాలను తలచుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ,ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చలేదు. ప్రజల్ని మోసం చేయడం కొనసాగిస్తోంది. మరోవైపు వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షం కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మిని గిరేష్, మున్నా మామ, వంగేటి అశ్విన్ రెడ్డి, అరవింద్ గౌడ్, రిథున్ రెడ్డి, హరి గౌడ్, మోర కృష్ణ మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి నలుమూలల నుంచి తరలివచ్చిన తదితరులు పాల్గొన్నారు.సమ మహేందర్ రెడ్డి, షేర్ రామన్ , వెంకట్ రాజ్ రెడ్డి , చింటు, పల్స కిరణ్ గణేష్ గౌడ్,పొన్న ప్రశాంత్, రేవంత్ రెడ్డి,ఆర్కల్ సన్నీ గౌడ్, అంజి, వరుణ్,బిఆర్ఎస్ పార్టీ యూత్ సెక్రటరీ కందుకూరు మండల్ పల్స కిరణ్ గణేష్ గౌడ్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు



### మహిళ కామ్రేడ్ భూమిక పుస్తక ఆవిష్కరణలో

## పాల్గొన్న ప్రేమ్ కుమార్ గౌడ్

### అమరవీరుల త్యాగాలు మరువలేనివి.. ప్రేమ్ కుమార్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో... మహిళ కామ్రేడ్ విజయలక్ష్మి భూమిక పుస్తక ఆవిష్కరణ లో పాల్గొన్న ప్రేమ్ కుమార్ గౌడ్.. మహిళ కామ్రేడ్ విజయలక్ష్మి భూమిక పుస్తకావిష్కరణ చేయించిన అమరవీరుల సంఘం బందు మిత్రులు.. కుటుంబ సభ్యులు తండ్రి సాయిలు గౌడ్ సోదరుడు యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ అక్కలు కృష్ణవేణి సునీత బావ రాజేందర్ గౌడ్ తమ్ముడు అనిల్ యొక్క కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది

## ఘనంగా జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో ఏనుగుల బాపు జన్మదినం వేడుకలో కాంగ్రెస్ నాయకులు గొడుగు కమలాకర్ పాల్గొని కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ,ఏనుగుల బాపును ఆ భగవంతుడు ఎల్లప్పుడూ చల్లగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ కట్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నర్సింలు, ఏనుగుల శ్రీధర్, పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



### జూలై 23 న విద్య సంస్థల బంద్ ను

## విజయవంతం చేయాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 18. మంచిర్యాల జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయాలనీ పిడిఎస్ యు జిల్లా కార్యాలయం మార్క్స్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ధాగం శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరాలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపొగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులుస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపిందాన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇప్పటికై ప్రభుత్వం స్పందించి,పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్యా రంగంలో ఉన్న అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రన చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలన్నారు. జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిఖిల్, ఏఐఎస్ఎఫ్ పి.వెంకటేష్, ఏఐఎస్బి జిల్లా నాయకులు సుమంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందాపురం ఎల్ గ్రామంలో విసిపిసి అవగాహన సదస్సు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ సమావేశంను విసిపిసి కమిటీ కన్వీనర్గా ఉన్న అంగన్వాడీ టీచర్ విజయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో పంచాయతీ సెక్రటరీ మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా గ్రామ స్థాయిలో తమ శాఖ నుండి పూర్తి సహకారం అందిస్తామని అదేవిధంగా గ్రామంలో పిల్లలు ఉన్న పేదరిక కుటుంబాలను గుర్తించి వారికి సామాజిక భద్రత సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని ఆ విధంగా గోవిందాపురం ఎల్ గ్రామంలో పాలన స్నేహపూర్వకంగా తీర్చిదిద్దటంలో అన్ని శాఖల సహకారం తీసుకుంటామని తెలిపారు.పోలీస్ కానిస్టేబుల్ ఏ ఆర్ చందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు ఉన్న వారందరూ పిల్లలేనని ఆ పిల్లలకు ఎటువంటి అవాంతరాలు, ఇబ్బందులు జరిగినా తమ యొక్క పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100కు కాల్ చేయాలని అన్నారు.గ్రామం లోని హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె. ప్రభావతి మాట్లాడుతూ పిల్లలందరూ బడిలోనే ఉండాలని పిల్లలు ఎవరూ కూడా పనిలో ఉండకూడదు అని అన్నారు.బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంది అని ఈ బాధ్యతల ప్రకారం పనిచేస్తున్న క్రై బృందాన్ని అభినందించారు.క్రై సంస్థ తరఫున పాల్గొన్న కరుణ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేశామని మీ కమిటీలకు విధిగా ప్రతినెల కమిటీ సభ్యులందరికీ మీటింగును నిర్వహించి ఆ మీటింగ్లో పిల్లల యొక్క సమస్యలను గుర్తించి ఆ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తున్నామని తెలిపారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఇబ్బందులు గుర్తించినట్లయితే ఎవరైనా సరే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కాల్ చేసి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాణి,జయలక్మి,ఆశా కార్యకర్తలు అంజలీదేవి,శిరోమణి,గ్రామ పెద్దలు,యువత తదితరులు పాల్గొన్నారు.



## పోషమ్మ గుడి నిర్మాణానికి రాంరెడ్డి రూ.1.02 లక్షల విరాళం

షాద్నగర్, జూలై 18 (మన సాక్షి ప్రతినిధి):కేశంపేట మండలానికి చెందిన లింగంధన గ్రామంలో నిర్మాణం కొనసాగుతున్న పోషమ్మ తల్లి ఆలయానికి దాతల తోడ్పాటుగా మాజీ సర్పంచ్ ఎడమ రాంరెడ్డి ముందుకొచ్చారు. ఆలయ నిర్మాణానికి రూ.1,02,116 (ఒక లక్ష రెండువేల నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..ఇది దేవాలయం మాత్రమే కాదు, గ్రామ సమైక్యతకు ప్రతీక. గ్రామస్థుల అభిమానం, దాతల సహకారం కలిస్తేనే ఈ నిర్మాణం ముందుకు సాగుతుంది. రాంరెడ్డి వంటి దాతల మద్దతు మాకు మార్గదర్శకమవుతుంది" అని తెలిపారు.దాత ఎ. రాంరెడ్డి మాట్లాడుతూ 'ఈ ఊరిని అమ్మవారిని నేను నమ్ముకున్నాను. అదే నన్నీ నెట్టుకొచ్చింది. ఇది నా వ్యక్తిగత విరాళం కాదు, పోషమ్మ తల్లికి సమర్పించిన నైవేద్యం. నా వంతు కర్తవ్యంగా భావించి సహాయంగా అందజేశాను" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కావాలి గుమ్మడయ్య, నాగిళ్ళ చిన్న రామస్వామి, ఎన్. పెద్ద కృష్ణయ్య, ఎన్. జంగయ్య, ఎన్. కృష్ణ, ఎన్. సురేందర్, ఎన్. భాస్కర్, ఎన్. బాలస్వామి, ఎన్. ఇస్తరి, ఎన్. బాలయ్య, ఎన్. చంద్రయ్య, ఎన్. బాబు, ఎన్. నరసింహ, ఎన్. చెన్నయ్య, ఎన్. శ్రీశైలు, పంది శ్రీనివాస్ రెడ్డి, కె. సత్యనారాయణ రెడ్డి, నాగిళ్ళ విష్ణు, నెల్లికంటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం అందించిన మాజీ ఎంపీటీసీ వనం మాధవి లక్షీకాంత్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎన్కేపల్లి మాజీ ఎంపీటీసీ వనం మాధవి లక్షీకాంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల దేవరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారంగా శుక్రవారం రూ.2 లక్షలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ వనం మాధవి లక్షీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయాల నిర్మాణం, అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. దేవరంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో తాము పాలుపంచుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు నరహరిరెడ్డి, మాణిక్యరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్, స్థానిక నేతలు ఎ.రవీందర్ రెడ్డి, హన్మంత్రెడ్డి, మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, డి.రాజు, బి.నరేందర్ రెడ్డి, ఎస్.శంకర్, ఎ.గోవర్ధన్ రెడ్డి, ముకుందరెడ్డి, డి.మధుసూదన్ రెడ్డి, ఆనందం చారి, ఎ.అనంత్రెడ్డి, ఎ.బాల్ రెడ్డి, బి.మల్ రెడ్డి, ఎ.వెంకట్ రెడ్డి, ఎ.మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# జడ్చర్లలో బీఆర్ఎస్‌కు కుదుపు

## మున్సిపల్ చైర్మన్ పుష్పలత, ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక

## సీఎం రేవంత్, ఎమ్మెల్యే అనిరుధ్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం

హైదరాబాద్, జూలై 18 (మన సాక్షి గొంతుక):జడ్చర్ల మున్సిపాలిటీలో రాజకీయ తారాస్థాయి మారుతున్నది. బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, బీజేపీ కౌన్సిలర్ లలితా నాగరాజు, బీఆర్ఎస్ కౌన్సిలర్ గుండు ఉమాదేవి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ చేరిక హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరిక,ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ జడ్చర్ల అభివృద్ధికి అనిరుధ్ రెడ్డి తీసుకువచ్చిన నిధులు, ప్రారంభించిన పలు అభివృద్ధి పనులు నాకు ఎంతో ప్రేరణనిచ్చాయి. ప్రజలకు పునర్నిర్మాణ ఆలోచనలతో కూడిన పాలన అందించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాను. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం కొత్త తెలంగాణ నిర్మాణానికి దారితీస్తోంది," అని పేర్కొన్నారు.కాంగ్రెస్‌కు ఊపు,ఈ తాజా చేరికలతో జడ్చర్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్థైర్యంగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పాలకవర్గంలో పార్టీకి గణనీయమైన బలం చేకూరే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



## మధిర నియోజకవర్గ అధ్యక్షులుగా

# మిట్టపల్లి కిషోర్ నియామకం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్‌మధిర నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం చింతకాని మండలం వందనం గ్రామం నందు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి అసెంబ్లీ ఇన్చార్జ్ దారెల్లి రమేష్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్,రాష్ట్ర ఈ సీ మెంబర్ కర్రి కృష్ణ,జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావులు పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణాన్ని బూత్ స్తాయి వరకు పూర్తి చేయాలని అన్నారు.అదేవిధంగా రాబోవు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మధిర నియోజకవర్గం షెడ్యూల్ కులానికి రిజర్వేషన్ ఉన్నా,ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దళితుడు అయినా కూడా ఈ నియోజకవర్గంలో ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి.కావున ఈ దాడులు ఆగాలంటే మనువాద పార్టీలలో పనిచేసే దళితులను కాకుండా, బహుజన సమాజం కోసం పని చేసే బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను గెలిపించుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మధిర నియోజకవర్గ అధ్యక్షులుగా మిట్టపల్లి కిషోర్ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు,గట్టిగుండె జకరయ్య,శ్రీనాథ్,రవి,సంతోష్ కుమార్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోటిపేద ప్రజల ప్రగతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరికి ఇండ్లు ఇవ్వలేదు అని,ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంఅని,బిఆర్ఎస్ పార్టీకి ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి సంబంధం లేదు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దనిఅని పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషితో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీల మేరకు ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం, లాంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు..

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి






స్టేషన్ ఘన్‌పూర్, జూలై 18, (మనసాక్షి గొంతుక): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్ర జంట పట్టణం శివునిపల్లిలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 5వేల 682 స్వయం సహాయక సంఘాలకు 17కోట్ల 36లక్షల వడ్డీలేని రుణాలను, 397స్వయం సహాయక సంఘాలకు 44కోట్ల 29లక్షల బ్యాంక్ లింకేజి రుణాలను పంపిణి చేశారు. 43 మందికి 30లక్షల 18వేల లోన్ భీమా చెక్కులను, 5గురికి 50లక్షల ప్రమాద భీమా చెక్కులను అందజేశారు. 4మండల సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల ఈఎంఐ 2లక్షల 78వేల రూపాయలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, విద్యాపరంగా ఎదిగినప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి వంటి పథకాలను మహిళలకు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలలోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షల భీమా సౌకర్యం ఉందని అన్నారు. మరణించిన వారు లోన్ తీసుకొని ఉంటే వారికీ 2లక్షల వరకు లోన్ భీమా కూడా ఉందని తెలిపారు. మండలానికి ఒక ఆర్టీసీ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్, డైరీ, పౌల్ట్రీ ఫామ్ లు, రైస్ మిల్లులు, జీన్నింగ్ మిల్లులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్ డివో వాసంతి, సెర్ప్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ మండల నాయకులు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 18 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ పలు కుటుంబాలను పరమార్శించి వారి పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడద్దని మాజీ మంత్రి తెలిపారు. కార్యక్రమాల్లో టిఆర్ఎస్ పార్టీ సంబంధించిన మండల నాయకులు తాజా మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,శుక్రవారం మాజీ మంత్రిని కలిసి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పార్టీకి అనుబంధం సంఘం పార్టీ తరపున ఇన్‌ఛార్జీగా నియమితులైన సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పువ్వుల గుస్చాం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో గొల్లపెల్లి మండల నాయకులు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు, లింగారెడ్డి,అశోక్ రావు,బొల్లం రమేష్,కలకోట సత్యం,దావుల రాకేష్ కుమార్,తాంద్ర కిరణ్,కోమల్ల జలందర్,చెవులమద్ది సంతోష్,రవి తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ తిరుమలగిరి

## సికింద్రాబాద్ లో దంచి కొట్టిన వాన...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక జులై 18 హైదరాబాద్ బాలానగర్ కూకట్ పల్లి మియాపూర్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయిన్ పల్లి తిరుమలగిరి మారేడ్ పల్లి బొల్లారం అల్వాల్ అకింపేట తదితర ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్డుపైన ఎక్కడ చూసినా నీళ్లతో నిండిపోయింది. వాహనాల రద్దీతో ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా అధికారులు సూచించారు. ఆకస్మాత్తుగా వాన పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు రహదారులు జలమయం అవడంతో ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. జిహెచ్ఎంసి సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. కాగా నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాదులో ఎక్కువగా కురుస్తాయని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల్లో మరో నాలుగు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెడ్ సి నాగరత్న తెలిపారు. ఆంధ్ర దక్షిణ కోస్తా తీరం వెంబడి ఉపరితలా ఆవర్తనం ఆవరించి ఉందన్నారు. హైదరాబాదు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగరత్న సూచించారు. శుక్రవారం రాత్రి కూడా భారీ వర్షం ఉందని ఆమె తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి అధికారులతో పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. నీరు అధికంగా నిలిచే ప్రాంతాలపై హైడ్రా బృందాలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయన అధికారులకు సూచించారు.

## స్థానిక ఎన్నికల సమరానికి

# సిద్ధంగా ఉండాలి




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని శుక్రవారం యాచారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశములో మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ్మ మాట్లాడుతూ..త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికలకు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికల్లో బరిలో ఉన్న నాయకులు, ఆశావహులు, ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణము,500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల లోపు పేదవారికి ఉచిత కరెంట్ ,రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు 10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యము, రైతులకు 2 లక్షల రుణమాఫీ,రైతులకు 9 వేల కోట్లతో రైతుభరోసా,భూమిలేని వారికీ సంవత్సరానికి 12వేల రూపాయలు,సన్న వడ్లకు ఒక కింటాల్ కి 500 రూపాయల బోనస్, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు,అర్హులైన వారికీ తెల్ల రేషన్ కార్డులు, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యము పంపిణి, సీఎం రిలీఫ్ ఫండ్ షాదీ ముబారక్ ,కల్యాణలక్ష్మి, ఎస్సి వర్గీరణ బిసిలకు 42 శాతము రిజర్వేషన్, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ధ్వారా 60 వేల ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ,త్వరలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు రాజీవ్ యువ వికాసం ధ్వారా సబ్సిడీ లోన్స్ , రైతులకు రెవిన్యూ పరమైన ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల భూ సమస్యలు తొలిగిపోయేలా భూ భారతీ చట్టం తదితర సంక్షేమ పథకాలను ప్రతి గ్రామములో ప్రతి గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించి చెప్పాలని సూచించారు.గత పాలకుల వైఫల్యాలను తెలియచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యములో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో జరుగుతుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియచేయాలి.వచ్చే స్థానిక ఎన్నికలలో అధిష్టానం కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్తిగా ఎవరిని ప్రకటించిన అందరూ కలసి కట్టుగా పనిచేసి జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబెర్స్ తో సహా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని యాచారం మండలము లో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామావత్ శ్రీనివాస్ నాయక్ ,గడల మల్లేష్ ,లిక్కి పాండు రంగారెడ్డి, వి తిరుమలేష్ , మస్కు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నెల్సన్

# మండేలా జయంతి వేడుకలు




మనసాక్షి గొంతుక/గోదావరిఖనిప్రపంచ శాంతి సేవకునికి ఘన నివాళులు ఒక్క నిమిషం పాటు మౌనం వహించి పూల మాల వేసి నివాళి సమర్పణ అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నెల్సన్ మండేలా నూట ఏడవ జయంతి వేడుకలు స్థానిక అడ్డగుంట్ల పల్లి, గోదావరిఖని లోని శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా జరిగాయి. ముందుగా ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్, పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్లు ,జ్యోతి లు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, విద్యార్థులతో పాటు వారు ఒక్క నిమిషం పాటు మౌనం వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ మాట్లాడినారు. దక్షిణ ఆఫ్రికా దేశంలో ఎన్నో ఏండ్లు వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి ఆ దేశానికి స్వేచ్ఛ తెచ్చిన మహనీయులు నెల్సన్ మండేలా అని ఆయన తెలిపారు. మన మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని స్ఫూర్తి గా తీసుకొని ప్రపంచ శాంతి కోసం కృషి చేసిన శాంతి సేవకుడని దాసరి. స్వప్న మహేష్ మండేలా సేవలను కొనియాడినారు. నెల్సన్ మండేలా సేవలకు మన దేశ ప్రతిష్టత్మాకమైన భారత రత్న, అంతర్జాతీయ నోబెల్ ప్రైజ్ పురస్కారం పొందరని గుర్తు చేసారు. ప్రతి ఒక్క విద్యార్థి మహనీయులను ఆదర్శముగా తీసుకొని దేశానికి, ప్రపంచానికి సేవ చేయాలని కోరారు. ప్రపంచ శాంతి కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాలలో ని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025

# ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి





మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్లాస్ రూముల కొరత ఉండడంతో గత వారం రోజుల క్రితం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు .సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కళాశాలలో ఉన్నటువంటి ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి రెండు గదులను పరిశీలించి వాటిని డిగ్రీ కళాశాల కేటాయించవలసిందిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆదేశించగా సానుకూలంగా స్పందించి డిగ్రీ కళాశాలకు ఉపయోగించుకోవడానికి అంగీకరించారు... జూనియర్ %ట% డిగ్రీ కళాశాలలో పరిశీలించడానికి వెళ్ళినా సబితా ఇంద్రారెడ్డి అక్కడ క్లాస్ రూమ్ లో విద్యార్థినీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు తో మాట్లాడుతున్న క్రమంలో కొందరు ఆర్టీసీ బస్సుల వల్ల ఇబ్బందిగా ఉన్నట్టు చెప్తూ కాలేజీ దగ్గర బస్సులు ఆపకుండా మహేశ్వరం చౌరస్తా పై ఆపడం వల్ల అక్కడినుండి కాలేజీ వరకు నడుచుకుంటూ రావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచగా, డిపో మేనేజర్ తో మాట్లాడి ఇక్కడ రిక్వెస్ట్ బస్ స్టాఫ్ ను ఏర్పాటు చేస్తానని విద్యార్థిని విద్యార్థులకు చెప్పారు...కీ'శే' చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం మండలం ఈనెల 9వ తేదీన జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన దిల్వార్ గూడ మాజీ సర్పంచ్ లికీ'శే' పరిగి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి కుమారుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మీ కుటుంబానికి మేము మా పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు .సబితా ఇంద్రారెడ్డి తోపాటు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి రాజేష్ , లచ్యా నాయక్, కాడమోని ప్రభాకర్, మోతిలాల్ , వెంకట్ రాజిరెడ్డి , విద్యాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# పాఠశాలకు బెంచీలు బ్యాగులు పంపిణీ

## చేసిన వెలగపూరి కరుణాకర్ రావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:
నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం బొల్లారం గ్రామంలో వికేఆర్ కన్స్ట్రక్షన్ అధినేత వెలగ పూరి కరుణాకర్ రావు గ్రామంలో యమ్ పి పి ఎస్ (%ఎజూజూం%) పాఠశాలకు బెంచీలు , స్కూల్ బ్యాగులు,బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుర్రంపోడ్ ఎస్ ఐ పసుపులేటి మధు, ఎంఈఓ యాదగిరి,హాజరై బ్యాగుల బెచేలు,విద్యార్థి లకు బుహుకరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.



# మతిస్థిమితం లేని వ్యక్తి హత్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట మండల కేంద్రంలో మతిస్థిమితం లేని వ్యక్తి హత్య మృతుడు బత్తుల అలియాస్ దొంగ నర్సిరెడ్డి అలియాస్ రాజిరెడ్డి, తండ్రి, రామ్ రెడ్డి, వయసు 52 సంవత్సరాలు, గ్రామం షారాజీపేట ఆలేరు మండలం చిన్నతనంలో నుండి మానసికంగా మెంటల్ వ్యాధితో బాధపడుతూ పిచ్చిపిచ్చిగా ప్రవర్తించేవాడు అప్పటినుండి ఎవరు పట్టించుకోకపోయేసరికి కొన్ని రోజులు వాళ్ళ అమ్మమ్మ దగ్గర పెంబర్తిలో ఉన్నాడు. గత 25 సంవత్సరాల నుండి బచ్చన్నపేటకు వచ్చి మతిమితం లేక షాపుల వద్ద అడుక్కుంటూ బస్టాండ్ సెంటర్లో గల ఉబేద్, యొక్క నూతన నిర్మాణం లో ఉన్న బిల్డింగ్ లో రాత్రి సమయంలో పడుకునేవాడు. నిన్నటి రోజు రాత్రి అదే బిల్డింగ్ లో హత్యకు గురి కాగా ఈ విషయం తెలుసుకొని ఈరోజు తేదీ ఉదయం 08:00 గంటలకు ఫిర్యాదురాలు అతని భర్తతో కలిసి బచ్చన్నపేట సెంటర్లో ఉన్న ఉబేద్ ,బిల్డింగ్ వద్దకు వచ్చి చూసేసరికి అతని మృతుడుని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి చంపివేసి ఉంటారని సంఘటన స్థలానికి వచ్చి చూడగా ముఖం చింద్రమై ఉండి మెదడు బయటికి వచ్చి దారుణంగా హత్య గురై చనిపోయి ఉన్నాడు ఫిర్యాదు మృతుడి యొక్క చెల్లెలు వరలక్ష్మి, భర్త వెంకటరెడ్డి, గ్రామం, ఆలింపూర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సంఘటన స్థలానికి బచ్చన్నపేట ఎస్సై హమీద్ నర్మెట్ట సీఐ అబ్బయ్య సిబ్బందితోపాటు హాజరై విచారణ చేపట్టారు డాస్కోడ్ క్లూస్ టీం ని పిలిపించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు, తదుపరి మృతదేయాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు,



# మహేశ్వరం నియోజకవర్గంలో భారీవర్షం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గములోని కందుకూరు మండలం బాలాపూర్ మండలం సరూర్ నగర్ మండలం మహేశ్వరం మండల కేంద్రాలలో భారీ వర్షం మున్సిపాలిటీ లలో జెల్ పల్లి, బాలాపూర్, బడంపేట్, సరూర్ నగర్, మహేశ్వరం మండల కేంద్రంలో.. పెద్దపులి నాగారం, దుబ్బచెర్ల, కోళ్ల పడకల్, నాగిరెడ్డిపల్లి, ఆకన్ పల్లి, గంగారం, పడమటి తండా, గ్రామాలలో. వర్షం ఎక్కువ పడడం పడటంతో.. కొన్నిచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడడం. మరియు పురాతనమైన ఇళ్లల్లోకి నీళ్లు రావడం ఇలాగే కొనసాగినట్లయితే పురాతనమైన ఇల్లు కూలిపోయే అవకాశాలు ఉన్నట్లు తెలియజేస్తున్నారు ఆయా ప్రాంతాలలో జనం అవస్థలు పడుతూ మరోవైపు పూర్తిగా మబ్బులు కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. వర్షం దాటికి మరికొన్ని ఏరియాలలో ఫ్రీ కాస్ట్ వేసుకున్న వెంచర్లల్లో వాటర్ పూర్తిగా నిండిపోయి చెరువును తలపిస్తున్న దృశ్యాలు.. వర్షం పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలియజేస్తున్నారు



## కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా

# కలిసిన చౌదర్ పల్లి సతీష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం జనగామ జిల్లా కార్యాలయంకు విచ్చేసిన సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్ పల్లి సతీష్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సతీష్ మెమోంటో తో బండి సంజయ్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో లింగాల గణపురం బిజెపి మండల అధ్యక్షుడు సంపత్ యాదవ్,లింగాల గణపురం ప్రధాన కార్యదర్శి గణేష్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాటిపాముల మల్లేష్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు నర్సింగుల ఉపేందర్,లింగాల ఆదిత్య,గొరిగే సంపత్,మరి కుక్కల ప్రశాంత్,కెమిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో అరుణోదయ రాష్ట్ర

# సదస్సును జయప్రదం చేయండి




దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో ప్రజల మౌలిక సమస్యలు పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు ప్రజా సంపదను దోచిపెట్టి పనిలో నిమగ్నమైందని ప్రజా కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని మద్యభారతంలో ఉన్న సంపదపై కార్పొరేట్ కంపెనీలు కన్నువేశాయని దేశ సంపాదన కొల్లగొట్టడానికి చట్టాలను సవరిస్తూ మోడీ ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందని అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరాల శ్రీకాంత్ అన్నారు

ఈనెల 19వ తారీఖు నాడు అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో పట్టణంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని వారు అన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ హెూం మంత్రి అమిత్షాలు ఆదివాసి ప్రాంతాలలో సంపదను జాతీయ, అంతర్జాతీయ కార్పోరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు అప్పజెప్పటానికి తీవ్రంగా శ్రమిస్తున్నారని ఇందులో భాగంగానే అటవీ ప్రాంతాలలో పోలీసు మిలిటరీ బలగాలతో అడవులను నింపేశారని అడవిలో నివసిస్తున్న మూలవాసులను అత్యంత దారుణంగా హింసించి చంపుతున్నారని ప్రశ్నించిన మేధావులను హక్కుల సంఘం నేతలను జైల్లో నిర్బంధిస్తున్నారని కళాకారులుగా దీనిని తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం మన మీద ఉన్నదని వారు అన్నారు. ఈ సందర్భంలో వారికి అండగా రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఆదివాసులకు తోడుగా నిలబడటం కోసం అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర సదస్సును నిర్వహిస్తోందనీ ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నాం

## ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

# -లారీని ఢీకొన్న బెలినో కారు నలుగురు మృతి




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: ఔటర్ రింగ్ రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఓ ఆర్ ఆర్ పెట్రోలింగ్ టీం సమాచారం ప్రకారం.. యాదాద్రి నుంచి పెద్ద అంబర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా బొంగులూరు వెళ్తున్న కారు (టీఎస్ 07 హెచ్ డబ్ల్యు5858) ఆదిభట్ల వద్దకు రాగానే అదుపుతప్పి లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు కావడంతో కారులో ఉన్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతి చెందిన వారిలో వరంగల్ జిల్లా మాసంపల్లి తండాకు చెందిన మాలోతు చందు 29 సంవత్సరాలు. మొయినాబాద్ మండలం ఎనకపల్లి కి చెందిన కావలి బాలరాజ్ 40 సంవత్సరాలు.



మహబూబాబాద్ కు చెందిన జనార్ధన్ 45 సంవత్సరాలు. సమాచారం అందుకున్న ఆదిభట్ల పోలీసులు ప్రమాద స్థలానికి వెళ్లి కారులోంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం కోసం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూర్, జూలై 18, (మనసాక్షి గొంతుక): మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ కాళేశ్వరం మీద, కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ మీద కేసులు ఉంటే కవిత తెలంగాణ మహిళలు తల దించుకునే విధంగా మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లి వచ్చిందని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా అవినీతికి పాల్పడితే ఇప్పుడు ఏ విధంగా కేసులు ఎదుర్కొంటున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గురివింద గింజ తన నలుపు తాను ఎరుగదు అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రెస్ మీట్లు పెట్టి విషం చీమ్ముతున్నారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయిందని అన్నారు. జనగామ జిల్లాలో 9వేల 700కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగ 14వేల 780 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయాని తెలిపారు. చిల్పూర్ మండలంలో 682కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగ 1157 మంది పేర్లు చేర్పులు జరిగాయాని అన్నారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డిఎస్ఓ, సంభంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇది పేదోడి ప్రభుత్వం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరికి ఇండ్లు ఇవ్వలేదు అని,ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంఅని,బిఆర్ఎస్ పార్టీకి ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి సంబంధం లేదు కానీ బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు అదేవిధంగా బిఆర్ఎస నాయకులు వచ్చే, 3 సంవత్సరాలు సంబరాలు చేస్తు కాంగ్రెస్ ప్రజా. ప్రభుత్వానికి జై కొట్టక తప్పదు. బిఆర్ఎస్ కు నాయకుల మాయ మాటలు నమ్మొద్దనిఅని పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషితో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీల మేరకు ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం, రేషన్ కార్డు లాంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు..




# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ఫ్రెండ్స్ యూత్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ఇంటి పెద్ద ని కోల్పోయిన కుటుంబానికి అండగా నిలిచిన ఫ్రెండ్స్ యూత్ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోమద్దికుంట రమేష్ %ం/శీ% లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పరామర్శించివారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందచేయడం జరిగింది వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పడం జరిగింది. ఇంకెవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కోరడం జరిగింది. ఇంకా ఎవరైనా నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లు ఉంటే మా ఫ్రెండ్స్ యూత్ కు తెలియజేస్తే అలాంటి కుటుంబాలకు మా వంతు సాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా

# లబ్ధిదారులను ప్రోత్సహించాలి

మన సాక్షి గొంతుక కథలాపూర్ జులై 18 : జిల్లాలోని వివిధ ప్రాంతాల పర్యటనలో భాగంగా శుక్రవారం కథలాపూర్ మండలంలోని తా%శీ%ండ్రియాల గ్రామంను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు.ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేలా అధికారులు చూడాలి ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు.నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటది వెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. అలాగే గ్రామంలో ఇరవై లక్షల రూపాయలతో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను ( నేషనల్ హెల్త్ మిషన్, ఎన్ హెచ్ ఎం నిధులతో ) పరిశీలించి నాణ్యత మరియు పరిమాణాలతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం తాండ్రియాల గ్రామంలోని పల్లె ప్రకృతి వనంను పరిశీలించి వనంలో పిచ్చి మొక్కలు గాని ముండ్ల పొదలు గాని ఉన్నట్లయితే వెంటనే తొలగించాలి పండ్ల మొక్కలను పెంచాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు.ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి ,ఈ పి ఆర్ ఓ లక్ష్మణరావు, కథలాపూర్ తహసిల్దార్ ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జునసాగర్ నియోజకవర్గం ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ శాసనసభ్యులు ప్రస్తుత నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ నోముల భగత్ క్యాంప్ ఆఫీస్ నందు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ లీడర్లు అందరూ కలిసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్లు పొదిలి శ్రీనివాస్, సురభి రాంబాబు, బొడ్డుపల్లి ఈదయ, మాతంగి కాశయ్య, కేశవ అయిన దుర్గారావు, మున్సిపాలిటీ సోషల్ మీడియా మధురాజు,సీతారాల మహేష్, రాంబాబు, బైరి నరసింహ, గార్లపాటి ఎల్లయ్య పాల్గొన్నారు.

# హత్య చేసిన నిందితులపై కేసు నమోదు చేసిన ఎస్సై ఉమా సాగర్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 18 జులై మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేష్ (26) తండ్రి రాజయ్య, కులం నేతకాని,అతడికి మరియు అదే గ్రామానికి చెందిన నైనాల రాజిరెడ్డి రాజన్న కులం మున్నూరు కాపు కులానికి చెందిన వ్యక్తి యొక్క కూతురు ప్రేమ వ్యవహారం విషయంలో వారిద్దరికీ గొడవల కాగా వెల్గటూరు పోలీస్ స్టేషన్లో మృతుడు మల్లేష్ పై కేసులు కూడా నమోదు అయినాయి, ఈ విషయంలో మృతుడు పై ఆగ్రహం పెంచుకున్న అమ్మాయి తండ్రి నైనాల రాజిరెడ్డి,రాజన్న ,మరియు అతని తమ్ముడైన నైనాల మల్లారెడ్డి,మల్లేష్ మరియు అతని స్నేహితుడైన చింతల హరీష్ గ్రామం కొత్తపేట అనువారు ముగ్గురు కలిసి పథకం ప్రకారం 17-07-2025 గురువారం రోజున మధ్యాహ్నం 01.30 సమయన వెల్గటూరు లోని కోటిలింగాల రోడ్డు గల పాత వైన్స్ వెనకాలకు తీసుకువచ్చి కత్తిపోట్లతో పొడిచి చంపి హత్య చేసినారు...మృతుడు తండ్రి సల్లూరి రాజయ్య ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమాసాగర్ తెలిపారు.



## వరి ధాన్యము కొనుగోలు చేయడంలో ముస్తాబాద్ మొదటి స్థానము

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు
వరి ధాన్యం కొనుగోలు సెంటరు లో ప్రారంభంగా మన ముస్తాబాద్ మండల్ ముస్తాబాద్ గ్రామము మొదటి స్థాయిలో వరి ధాన్యము కొనుగోలుచేయడం జరిగింది కావున ఇట్టి కార్యక్రమానికి కలెక్టరేట్ ఆధ్వర్యంలో సన్మాన జరిపించడం జరిగింది



# పెన్షన్లు పెంచకుంటే...

## రేవంత్‌కు భవిష్యత్తు ఉండదన్న గిద్దె రాజేష్

బస్వాపురం నుంచే సీఎం రాజీనామా కోసం పోరాటం ప్రారంభిస్తామని హెచ్చరిక

ఆగస్టు 13 లోగా హామీలపై అమలు జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు

షాద్ నగర్, జూలై 18 (మన సాక్షి గొంతుక)అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు పెన్షన్లు పెంచుతామన్న హామీని నెరవేర్చకపోతే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి భవిష్యత్తు ఉండదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ హెచ్చరించాడు. ఆగస్టు 13 లోగా హామీలను నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డి రాజీనామాకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశాడు.భువనగిరి మండలం బస్వాపురంలో శుక్రవారం నిర్వహించిన పింఛన్‌దారుల గ్రామసదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దె రాజేష్ మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి పలు బహిరంగ సభల్లో వృద్ధుల పెన్షన్‌ను రూ.4000కి, వికలాంగుల పెన్షన్‌ను రూ.6000కి పెంచుతామని హామీ ఇచ్చాడు. కానీ ఏడాదిన్నర పాలన పూర్తవుతున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఇది మోసం కాదు మరేమిటి?" అంటూ మండిపడ్డాడు.వికలాంగుల సంక్షేమ శాఖకు ప్రత్యేక అధికారులు వంటివన్నీ తక్షణమే అమలులోకి తేవాలని డిమాండ్ చేశాడు.రాష్ట్రాన్ని దిగ్బంధించేందుకు సిద్ధమ్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్‌ను దిగ్బంధించి, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసిం, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, మచ్చ ఉపేందర్, నిమ్మల సత్యమ్మ, బరిగే కృష్ణ తదితరులు, సంఘం కార్యకర్తలు, పింఛన్‌దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 18: కోరుట్ల మండలం లోని చిన్న మెట్పల్లి గ్రామంలో పిఎంజివై పథకం ద్వారానిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి అలాగే చిన్న మెట్పల్లి నుండి కట్లకుంట వరకు మరియు కట్లకుంట నుండి తొంబర్ రావు పేట్ వరకు నిర్మిస్తున్న తారురోడ్డు పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.చిన్న మెట్పల్లి గ్రామంలో హై లెవెల్ బ్రిడ్జి మరియు వివిధ గ్రామాలకు వెళ్ళుటకు రోడ్డు పనులు నడుస్తున్నందున ప్రజలకు మరియు జంతువులకు ఎలాంటి హాని జరగకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్లను సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలనీ అధికారులు సమన్వయంతో వేగవంతంగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో కలెక్టర్ వెంట, కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి , ఈ పి.ఆర్.ఓ లక్ష్మణరావు మండల ఎమ్మార్వో , ఎంపీడీవోలు మరియు సంబంధిత ,అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవానికి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరు

గ్రామదేవతల కాపాడే చల్లని కడచూపు కోసం బోనం సమర్పణ

షాద్‌నగర్ 2వ, 14వ వార్డుల్లో భవాని మాత, మైసమ్మ బోనాల ఊరేగింపులు





మన సాక్షి గొంతుక, షాద్‌నగర్:గ్రామదేవతల పూజలలో అతి ముఖ్యమైన బోనాల జాతర షాద్‌నగర్ పట్టణం లో హర్షాతిరేకాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరంతా అమ్మవారి జయజయకారాలతో మార్మోగింది. 14వ వార్డులో భవాని మాత బోనాలు, 2వ వార్డులో మైసమ్మ బోనాల ఊరేగింపు కార్యక్రమాల్లో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు."నైవేద్యమే బోనం %-% శాంతి, ఆరోగ్యానికి చిహ్నం"ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, "బోనం అనేది కేవలం పూజాక్రియ మాత్రమే కాదు, గ్రామదేవతలకు సమర్పించే విశ్వాసమయ నైవేద్యం. బోనాల వల్ల గ్రామాల్లో శాంతి నెలకొంటుంది, అంటువ్యాధులు దరిచేరవు అని ప్రజలు నమ్ముతారు" అని వివరించారు.అమ్మవారికి బోనం %-% ప్రజలకు భరోసాభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో, పల్లకీ ఊరేగింపులు, డప్పు విన్యాసాలు, కళాశాఖల ప్రదర్శనలు ఉత్సాహాన్ని పెంచాయి. మిఠాయి, పూలతో అలంకరించిన బోనాలను భక్తులు భుజాలపై ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు.ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతంఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీని మాజీ కౌన్సిలర్లు, కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ప్రజల ఆశీర్వాదం కోసం పనిచేస్తున్న నాయకత్వానికి ఇది సూచికగా నిలుస్తుందని ప్రజలు పేర్కొన్నారు.పాల్గొన్నవారు:మాజీ కౌన్సిలర్లు బచ్చలి నర్సింహా, చెట్ల పావని నర్సిములు, నాయకులు సుజీవన్, %ూరాజూ% డైరెక్టర్ శ్రీనివాస్, దినేష్ సాగర్, కాశన్న సార్, పాండు, సల్ల మహేష్, చెరుకు శివ, నడికుడ సంతోష్, గుడ్డు యాదవ్, సుధీర్, గోపాల్, జీజో, చెట్ల జంగయ్య, పిట్టల నరసింహ, కొండం మల్లేష్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, రాజు, కుమార్, నరేష్, ప్రవీణ్ అల్లాడ, గణేష్, చెరుకు మల్లేష్, మంగ శివ, శేఖర్, యాదయ్య, గోపాల్ గౌడ్, బైరాముని మహేష్, అజయ్, నరేందర్ రెడ్డి, ఆర్వి రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025



# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం గ్రామ, మండల స్థాయిలో మళ్లీ మరోసారి గెలుపుతో బిఆర్ఎస్ జండా ఎగరేద్దాం అని మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి పిలుపునిచ్చారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జిగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యకర్తల ఆత్మీయ పలకరింపులో పాల్గొన్నటువంటి గద్దల నర్సింగరావు ,పెద్దిరాజు రెడ్డి , ఉల్లెంగల నర్సింగ్, జనగామ జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి , జనగామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మరియు బాల్ద శ్రీధర్, మరియు ఉల్లెంగల శ్రీనివాస్ నారాయణపురం ,నక్కవోనిగూడెం మాజీ ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మల్లారెడ్డి 50 పాల ఉత్పత్తిదారుల చైర్మన్ సత్తయ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి, గద్దల నరసింహారావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది .సమావేశంలో పార్టీ నాయకులకు దిశా నిర్దేశాలను తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ గెలుపులో అందరూ కలిసికట్టుగా పార్టీ నిర్ణయించిన వ్యక్తిని ఏకగ్రీవంగా గెలిపించుకునే విధంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలియజేస్తూ మాట్లాడడం జరిగినది.

# పది ఏండ్లలో మీరు ఇచ్చిన ఇండ్లు ఎక్కడ బిఆర్ఎస్ నాయకుల్లారా..



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంపది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీరు ఇచ్చిన ఇండ్లు ఎక్కడ ఉన్నాయో చూపెట్టండి టిఆర్ఎస్ నాయకుల్లారా మీ కపటం మాటలను ప్రజలు నమ్మరు అనిఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంఅని,బిఆర్ఎస్ పార్టీకి ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి సంబంధం లేదు అని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజ్ అన్నారు.పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషితో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను ఏం. యల్. ఏ ఇచ్చిందని చెప్పుకోవడం విడ్డూరమని గడిచిన పది సంవత్సరాలలో ఒక్కడబల్ బెడ్ రూమ్ ఇప్పించలేదని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లను మేమే ఇచ్చినామని చెప్పుకుంటూ కేసిఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం విడ్డూరం అన్నారు. నిజంగా బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేయాల్సి వస్తే పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని హితవు పలికారు.



# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన ఘటన నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం తేనేపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కంకటి పర్వతాలు అనే రైతుకు చెందిన ఎద్దు రోజు మాదిరిగా వ్యవసాయ పొలం వద్ద మేపుతుండగా ప్రమాద వషాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద శుక్రవారం విద్యుత్ షాక్ గురై మృతి చెందింది.వ్యవసాయ పనుల సీజన్ కావడంతో ఎద్దు మృతి చెందడంతో రైతు దుఃఖ సంద్రంలో మునిగిపోయాడు.మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. 80,000 ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# మందమర్రి బురదగూడెంలో దొంగతనం





మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 18. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి లోని బురదగూడెంలో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని దొంగలు చొరబడి సుమారు ఆరు తులాల బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బురదగూడెంకు చెందిన సింగరేణి ఉద్యోగి దుర్గం రాజ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పనుల నిమిత్తం జూలై 16న ఇంటికి తాళం వేసి బంధువుల ఊరికి వెళ్లారు. తిరిగి శుక్రవారం ఉదయం, వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. వారు ఊరిలో లేని రెండు రోజుల రాత్రి సమయంలో ఈ దొంగతనం జరిగి ఉండవచ్చని బాధితులు అనుమానిస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా, బీరువా తెరిచి ఉండి, అందులో దాచిన ఆరు తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు.బాధితుడు దుర్గం రాజ్ కుమార్ అందించిన ఫిర్యాదు మేరకు మందమర్రి అదనపు ఎస్ఐ ఎన్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న వెంటనే మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నేరస్తులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేసేందుకు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు.మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ...నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామనీ, అతి త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.పండుగలు, శుభకార్యాల సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, దొంగతనాల నివారణకు ఈ క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఊరికి వెళ్లేటప్పుడు ఎక్కువ రోజులు ఊరికి వెళ్తున్నట్లయితే ఆ విషయాన్ని మీ పక్కింటి వారికి లేదా మీకు నమ్మకమైన వారికి తెలియజేయలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో నేరుగా సమాచారం అందించడం ద్వారా పోలీసుల గస్తీ సేవలను పొందవచ్చని తెలిపారు. విలువైన వస్తువులు బంగారం, వెండి ఆభరణాలు, పెద్ద మొత్తంలో నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచి వెళ్లవద్దన్నారు. బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం అత్యంత సురక్షితమని పేర్కొన్నారు. ఇంటి తలుపులకు, కిటికీలకు నాణ్యమైన, దృఢమైన తాళాలు బిగించుకోవాలని, రాత్రి సమయాల్లో ఇంటి బయట లైట్లు వేసి ఉంచడం మంచిదన్నారు.అపరిచితుల పట్ల జాగ్రత్త అవసరమని మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే, వెంటనే పోలీసులకు (డయల్ 100) సమాచారం ఇవ్వాలన్నారు. సామాజిక మాధ్యమాలలో గోప్యత అవసరమని, మీరు ఊరికి వెళ్తున్నట్లుగానీ, ఇంట్లో ఎవరూ లేరనిగానీ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని, ఇది దొంగలకు సమాచారం ఇచ్చినట్లు అవుతుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని, ఆర్థికంగా స్తోమత ఉన్నవారు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను అరికట్టవచ్చు అన్నారు. నేరస్తులను సులభంగా గుర్తించవచ్చని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించడం ద్వారా ఇలాంటి నేరాలను అరికట్టవచ్చని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు.





# ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యం అందరూ ఆరోగ్యంగా ఉండాలి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలో గల టీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ హాస్టల్ ఎస్సీ కాలనీ మరియు శాంతి నిలయంలో జరిగిన వందరోజుల్లో టీ.బి. విముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థినిలకు అలాగే ఎస్సీ కాలనీలో టెస్ట్ శాంపిల్స్ స్వీకరించడం జరిగింది. వృద్ధులకు అనుమానిత వారికి కళ్ళే మరియు డెంగ్యూ మరియు టీబి పరీక్షల కొరకు పరీక్షా నమూనాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపల్ పి వి పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ టి స్వర్ణమార్త,ఏఎన్ఎం జి.సరస్వతి,సూపర్వైజర్ వెంకటలక్ష్మి, ఆశ వర్కర్లు ఏం లీల కుమారి, విజయ, తులసి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పుట్టినరోజు సందర్భంగా

# బోరబండాలోని ఒడిబియం అమ్మవారి ఆలయంలో పూజలు





మనస్సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 18 విజయభాస్కర్బోరబండాలోని ఒడిబియం అమ్మవారి ఆలయంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, నైవేద్యం అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం మరియు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు.ప్రాంత ప్రజలతో మమేకమై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ మన మూలసాంప్రదాయాల లోతైన విలువలను ఇలాంటి భక్తి కార్యక్రమాల ద్వారా కొత్త తరానికి పరిచయం చేయడంఅవసరమని గ్రామ దేవతల ఆశీస్సులతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజల ఉత్సాహం, భక్తిశ్రద్ధల నడుమ పండుగవాతావరణం సందడిగా సాగింది. రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి వెంకట స్వామి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, నైవేద్యం అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం, సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి అనంతరం ప్రాంత ప్రజలతో మమేకమై పూజా కార్యక్రమాల మన మూల సాంప్రదాయాల లోతైన విలువలను ఇలాంటి భక్తి కార్యక్రమాల ద్వారా కొత్త తరానికి పరిచయం చేయడం అవసరమని గ్రామ దేవతల ఆశీస్సులతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజల ఉత్సాహం, భక్తిశ్రద్ధల నడుమ పండుగవాతావరణం సందడిగా సాగింది.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రోడ్ల పైన వరి నాట్లు బీజేపీ నాయకుల దొంగ నాటకాలు



వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో శుక్రవారం రోడ్డు వేయాలని, బస్టాండ్ నిర్మించాలని ధర్నా నిర్వహించి, రోడ్డుపై ఉన్న గుంతలలో నాటు వేసి నిరసన తెలిపి అనంతరం ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ విషయం ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ ఒక ప్రకటన ద్వారా స్పందిస్తూ , రోడ్ల పై వరి నాట్లు బిజెపి నాయకుల దొంగ నాటకాలని అన్నారు. ఈ నెల 15న రోడ్డు కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రూ.2 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని పేర్కొన్నారు. వెంటనే రోడ్డు పనులు మొదలు పెట్టాలి అంటే టెండర్ వేయాలి టెండర్ కాల్ చేయక ముందే కాంట్రాక్టర్లకు అగ్రిమెంట్ కాకముందే ఇప్పటికి ఇప్పుడే రోడ్డు వేయాలి అంటే ఎలా కుదురుతుందని, ఈ మాత్రం కూడా కనీసం అవగాహన లేని బీజేపీ నాయకులు చిల్లర వ్యవహారాలు మానుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారం తో అతి తొందరలో రోడ్డు వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో రోడ్డు సమస్య గురించి రాయపోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల విన్నపం మేరకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెంటనే స్పందించి రోడ్డు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతొ రూ.2 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయడం వలన జనాలు చెప్పుకోవటానికి మేము చెప్తేనే రోడ్లు వేస్తున్నారని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి రోడ్ల పైన వరి నాట్లు అనే దొంగ నాటకాలు బిజెపి నాయకులు ఆడుతున్నారు. రోడ్డు పైన వరి నాట్లు వ్యవహారం చూస్తే కొత్త బిచ్చగాళ్ళు పొద్దు ఎరుగరు అన్నట్టు బీజేపీ నాయకుల పోకడలు ఉన్నాయానారు. మీ స్థాయికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదన్నారు. బిజెపి మండల అధ్యక్షులు ఇంకా కాంట్రాక్టర్ ముసుగులోనె ఉన్నారని, ఆ భ్రమలో నుంచి బయటకు రావాలని నియోజకవర్గంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చేసిన నాసిరకం కాంట్రాక్టు పనులన్నీ చుస్తేనె చెప్పొచ్చు .మీరు ఎంత కేటుగాల్లో అని మండిపడ్డారు. అసలు మల్ రెడ్డి రంగారెడ్డి దిష్టిబొమ్మ తగలబెట్టాల్సిన అవసరం మీకు ఏమొచ్చింది..? రాయపోల్ గ్రామంలో పార్టీలకతీతంగా ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకా..? మీరు ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దహనం చేశారు..? బీజేపీ పార్టీ అని తెలిసి కూడా మి పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లు కేటాయింపు చేసినందుకా.. ఎమ్మెల్యే దిష్టి బొమ్మ దహనం చేశారని ఘాటుగా విమర్శించారు. గ్రామం లొ రోడ్డు సమస్య ఈనాటిది కాదు గత పది సంవత్సరాల నుండి ఉన్నదేనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం ప్రతిపక్ష పాత్ర పోషించే లేని బీజేపీ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించడం విడ్డురంగా ఉందన్నారు. నోరు తెరిస్తే కేంద్ర ప్రభుత్వం నిధులు అంటున్నారు. మరి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి రాయపోల్ గ్రామంలో రోడ్డు వేయచ్చు కదా.. అది మాత్రం మీకు చేత కాదు అని విమర్శించారు. గ్రామాల్లోకి ఏ రాజకీయ పార్టీ అధినాయకుడు వచ్చిన ఫ్లెక్సీల రూపంలో స్వాగత తోరణాలు కట్టడం ఆనవాయితీ కాబట్టి ఎమ్మెల్యే రాయపోల్ గ్రామానికి విచ్చేసినందుకు పెద్ద ఎత్తున స్వాగతం పలికాము దీన్ని కూడా మీరు ఓర్చుకోలేక తప్పుపడుతున్నారు అంటే అది మీ మూర?త్వానికి నిదర్శనమన్ని అయన పేర్కొన్నారు.




## నేడు శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కి రానున్న కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర చీఫ్ రామచంద్రరావు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి నేడు శనివారం ఉదయం శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కి కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర చీఫ్ రామ్ చందర్రావు రానున్నారని రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగల్ల రాములు గౌడ్ తెలిపారు. వివిధ రైళ్ల హాల్ట్ ల గురుంచి పలు పార్టీల స్థానిక నేతలు వినతి పత్రాలు ఇవ్వనున్నారు. కేంద్ర మంత్రులతో పాటు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ హాజరు కానున్నారని పేర్కొన్నారు.



## కోల్డ్ స్టోరేజ్ యజమానులు ట్రేడర్స్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ఏఎంసీ చైర్మన్

మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో కోల్డ్ స్టోరోజ్ యజమానులు మరియు ట్రెడర్స్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినారు మొట్ట మొదటిగా ప్రతి ట్రేడరు ట్రేడింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు..మిర్చి కొనుగోలు చేసిన రైతులకు సకాలంలో పేమెంట్ చెల్లించాలని ఒకసారి ధర నిర్ణయించిన తర్వాత ఎటువంటి పెండింగ్ లు పెట్టకూడదని రైతులకు న్యాయం జరిగే విధంగా పలు సూచనలు చేసినారు..ట్రేడ్ లైసెన్సులు తీసుకొనుటకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని కొంత సమయం అవసరమని ట్రేడర్స్ ఆడిగినందున ఇట్టి విషయాని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి తెలియపరిచి వివరణ ఇస్తాను అని హామీ ఇచ్చినారు.. అంతేకాక మధిర మార్కెట్ ను రెగ్యులర్ మార్కెట్ గా మార్చుటకు కూడా భట్టి విక్రమార్క కి తెలియపరుస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ లు కె చంద్రశేఖర రావు, ఇల్లందు గ్రేట్ 3 సెక్రటరీ నరేష్ కొత్తగూడెం మార్కెట్ సూపర్వైజర్ వెంకటేశ్వరావు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు..






## చేతుల్లో పూసిన రంగులు మన సంస్కృతికి ప్రతిబింబాలు

మన సాక్షి గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఆషాఢం నెల చివరి శుక్రవారం సందర్భంగా మెహందీ పోటీ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై మెహందీ కళను తమ ప్రత్యేక శైలిలో ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి అంజన బాబు పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో మన సంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలకపాత్ర వహిస్తాయి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డైరెక్టర్ సి.హెచ్ చందు విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో మూడు ఉద్యోగాలు సాధించిన అనూష ను సన్మానించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి...



మన సాక్షి గొంతుక /తొర్రూరు జూలై18. యువత కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెలువరించే నోటిఫికేషన్ లను అందిపుచ్చుకొని ఉద్యోగాలు సాధించాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.మండలంలోని కంటాయపాలెం గ్రామ పరిధిలోని కస్నా తండాకు చెందిన బానోతు అనూష మూడు ఉద్యోగాలు సాధించగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో యువతిని ఝాన్సీ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు.గిరిజన యువతి అనూష స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీ ఐ)లో జూనియర్ అసోసియేట్, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐడిబిఐ) లో జూనియర్ అసిస్టెంట్ మేనేజర్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్ పి ఎఫ్) కానిస్టేబుల్ గా ఉద్యోగాలు సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...యువత లక్ష్యసాధన దిశగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఉద్యోగ సాధనకు పేదరికం అడ్డు కాదని అనూష నిరూపించిందని, మొక్కవోని దీక్షతో సన్నద్ధమై మూడు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మోకాటి వెంకన్న, నాయకులు ఎనగందుల శ్రీనివాస్, ఎన్. ఉపేందర్, మందపరి కుమార్, మందపురి శ్రీధర్, బానోత్ సోమన్న, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన సమస్యగా మారిన గుంతలో వరి నాట్లు వేసి వినూతన నిరసన

మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో ఈ ప్రధాన సమస్యను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి గత నెల క్రితం ఈ సమస్యపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజులలో ఈ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రెండు మూడు రోజులు గడిచి నెల రోజులు పూర్తి కావస్తున్న ఈ సమస్యపై ఇప్పటివరకు పరిష్కరించలేదు. శుక్రవారం భాజపా నాయకులు గ్రామస్తుల తో కలిసి ప్రధాన సమస్య గా మారిన గుంతలలో వరి నాటు వేసి ఎమ్మెల్య దిష్టి బొమ్మ దహనం చేసి వినూతన నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని రాయపోల్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, రమణారెడ్డి, సత్యనారాయణ జి, రావుల మల్లేష్, నరసింహ ,సత్యనారాయణ ,ప్రవీణ్, కార్తీక్ ,శివ ,శ్రీను ,చంటి, విజయ్, నవీన్, భాస్కర్, నరేష్ , శంకర్ పలువురు పాల్గొన్నారు.



## అంగరంగ వైభావంగా ఘనంగా శ్రీ మైసమ్మ శ్రీ పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 18 హైదరాబాద్ కొందుర్గు మండలం చెక్కలోని గూడ గ్రామంలో మైసమ్మ పోచమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని, ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. గ్రమంలో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలను ఎత్తుకొని, వాటిని వేపకొమ్మలతో అలంకరించి, ఊరేగింపుగా బయలుదేరారు. ఊరేగింపులో ముందుగా మహిళలు నడుచుకుంటూ ముందుకు సాగగా, వెనుక వున్న మహిళలు డప్పుల చప్పుళ్ల మధ్య బోనాలతో నడుస్తూ భక్తిస్థాయిలో అమ్మవారిని ఆరాధించారు. ఇంటింటి మహిళలు బయటకు వచ్చి, బోనం తీసుకెళ్తున్న మహిళల కాళ్లకు నీళ్లు పారబోసి, దండం పెట్టుకుంటూ, తమ భక్తిభిమానాన్ని చాటుకున్నారు.ఈ గొప్ప ఉత్సవం చివరగా మైసమ్మ పోచమ్మ ఆలయం వద్ద ముగిసింది. అక్కడ భక్తులు తమ తమ బోనాలను సమర్పిస్తూ %–"మమ్ము చల్లగా చూడమ్మా%" మా ఇంట్లో సంతోషం కురిపించమ్మా" అంటూ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం సజావుగా, శాంతియుతంగా ముగియడంతో, గ్రామ వాసులంతా ఆనందంతో పాటు ఆధ్యాత్మిక తృప్తిని పొందారు. గ్రామీణ సాంప్రదాయం, మహిళల భక్తి, ఆచార సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ బోనాల పండుగ, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బోనకల్ మండలం లో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

లబ్ధిదారుల ఆనందోత్సవాలు మన సాక్షి గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి మంద అశోక్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారులు బోనకల్ మండల గోవిందపురం (ఎల్) గ్రామంలో బండారు పల్లి నాగమణి ఇంటికి ముగ్గులు పోసినా తరువాత శంకుస్థాపన చేసిన గోవిందపురం(ఎల్) గ్రామ శాఖ అధ్యక్షులు ఉమ్మినేని బాబు మరియు మండల నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు లబ్ధిదారులు ఇన్నాళ్లు గుడిసెలో పెంకు ఇళ్లతో వానలకు ఎండకు ఎన్నో కష్టాలు పడ్డాము గత ప్రభుత్వం ఇళ్ళు ఇస్తుంది అని 10సవంత్సరాలు నమ్మి మోసపోయాము కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2సంవత్సరం కూడా పూర్తి కాకా ముందే 5లక్షల రూపాయల ఇందిరమ్మ ఇళ్లను ఇంచినందుకు లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వంనికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు గ్రామ సెక్రటరీ గ్రామ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉమ్మినేని బాబు,ఉప అధ్యక్షులు ధర్మపురి పుల్లయ్య,ఉప కార్యదర్శి యేసుపోగు బాలకృష్ణ,గ్రామ నాయకులు కన్నీపోగు బాబు,కొమ్ము స్వామిదాసు,ఆధురి మనోజ్,జెట్టెం పుల్లయ్య పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 19 జూలై 2025

# విద్యారంగ సమస్యలు పరిష్కారానికై

## ఈనెల 23,న విద్యాసంస్థల బంద్...




వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో... మన సాక్షి గొంతుక /తొర్రూరు జూలై 18. విద్యారంగ సమస్యల పరిష్కారానికై, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కళాశాలలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్ , పి డి ఎస్ యు జిల్లా నాయకులు బానోతు రవీందర్ , ఏఐఎఫ్డిఎస్ గుగులోత్ అరుణకుమార్, పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపించడం లేదని విమర్శించారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల మీదున్న ప్రేమ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యాసంస్థల మీద లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం లాలూచీ విధానానికి నిదర్శనం అన్నారు, ఎవరికివారు ఇష్టానుసారంగా వారికి నచ్చిన విధంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు పాఠశాలలో వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని స్టేషనరీ సైతం తమ పాఠశాలలోనే విక్రయిస్తూ విద్యావ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల తీరు కనిపిస్తుందన్నారు డొనేషన్ల పేరుతో పాటు ఫీజులు అధికంగా వసూలు చేయడంతో పాటు యూనిఫాంలో పుస్తకాలు తమ వద్ద కొనుగోలు చేయాలంటూ తల్లితండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. 23న జరిగే బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి తల్లిదండ్రులు బంద్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లకావత్ సతీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్, పిడిఎస్యు నాయకులు శ్యామ్, ఏఐఎఫ్డిఎస్ రామ్ చందర్, విష్ణు, మనోజ్, రాకేష్ లు తదితరులు పాల్గొన్నారు.



# గాంధారి మైసమ్మ జాతరకు సర్వం సిద్ధం

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు మంచిర్యాల డి.సి.పి ఎగ్గడి భాస్కర్ మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 18.మందమర్రి మండలం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని ఈ నెల 20 ఆదివారం జరిగే గాంధారి మైసమ్మ జాతరకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కోరిన కోరికలు తీర్చే మహిమ గల తల్లి మైసమ్మ తల్లి. ఆషాఢా మాసం చివరి ఆదివారం రోజున నిర్వహించే బోనాల జాతర బొక్కలగుట్ట జాతీయ రహదారి ప్రక్కన కొలువు దీరిన గాంధారి మైసమ్మ ఆలయాన్ని అంగరంగ వైభవంగా సింగారించారు ఆలయ కమిటీ సభ్యులు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాక ఇతర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వసతులు కల్పించారు. కోళ్ళు, మేకలు బలి ఇచ్చి మొక్కలు చెల్లించుకునేవారు అటవి శాఖ అధ్వర్యంలో నిర్మించిన పార్క్ లో వన భోజనాలకు నీటి వసతితో ఇతర సదుపాయాలను కల్పించారు. బొక్కలగుట్ట వాగు ఒడ్డు నుండి 250 బోనాలను మహిళ భక్తులు నెత్తిన ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించుకుంటారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా పోలీసులు బారి బందోబస్తును ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. జాతరకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి వస్తున్న నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఆలయానికి ప్రక్కనే జాతీయ రహదారి ఉన్నందున ట్రాఫిక్ పై ఆంక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులు సహకరించాలని కోరారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తో పాటు ఇద్దరు ఎసిపి, ఏడుగురు సీఐ, 20 మంది ఎస్సై లు, సుమారు 200 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.



# ఏదుల రేవల్లి రోడ్డును పరిశీలించిన మేఘారెడ్డి

మనసాక్షి గుంతిక గద్వాల జిల్లా ప్రతిని ధి జులై 18 విజయభాస్కర్ 25 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రేవల్లి, అనంతపురం, ఏదుల, తీగలపల్లి రోడ్డును వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు శుక్రవారం పరిశీలించారు ఈ రోడ్డు నిర్మాణంతో నాగర్ కర్నూల్, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించే ఈ రహదారి గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు కార్యక్రమంలో రేవల్లి గోపాల్పేట ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ద్యారపోగు వెంకటేష్ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్



# మద్దుట్ల లో స్థానిక సంస్థల సన్నాక సమావేశం

మన సాక్షి గొంతుక/మల్యాల, (నేరెళ్ళ శ్రీనివాస్ ) మల్యాల మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మద్దుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి పార్టీ జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శనిగరపు తిరుపతి పోతని రవి, నులుగొండ సురేష్, చిట్టెం భూమన్న, కొనగంటి శ్యాంసుందర్, బండి రవి గౌడ్, కొత్తపల్లి బాబు, ఎం డి ఇమామ్, నల్ల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# హాజీపూర్ తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 18. మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా గురువారం బాధ్యతలు తీసుకున్న పి.చంద్రయ్య శుక్రవారం హాజీపూర్ తాహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ సిబ్బంది పూలకుండి ఇచ్చి అదనపు కలెక్టర్ కి స్వాగతం పలికారు.అనంతరం తహాశీల్దార్ కార్యాలయ సిబ్బందితో రెవెన్యూ సదస్సుల ద్వారా భూభారతి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఆమోదం అవ్వడానికి తీసుకోవలసిన పలు సూచనలు చేశారు. వీలైనంతగా రైతులకు సేవ చేసేలా వారి దరఖాస్తులను నిశితంగా పరిశీలించి దరఖాస్తు ఆమోదం అయ్యే విధంగా చూసి పై అధికారులకు పంపించాలని ఆదేశించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది గదిని, భూభారతి గదిని పరిశీలించి రిజిస్ట్రేషన్ ల కొరకు వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాసరావు దేశ్ పాండే, నాయబ్ తహాశీల్దార్ అతీష్, సీనియర్ అసిస్టెంట్ రంజిత్, గిర్దావర్లు యేసయ్య మంగ , తహాశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# మనస్థాపానికి గురై ఇంటర్ విద్యార్థి ఆత్మ హత్య

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 18: మన స్థాపానికి గురై విద్యార్థి ఆత్మ హత్య చేసుకున్న ఘటన కోరుట్ల పట్టణంలో చోటుచేసుకు%శీ%ది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతానికి చెందిన వడ్ల కొండ వశిష్ట ( 17) కరీంనగర్ లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.ఇతను కొన్ని రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మ ఆత్మ చేసుకున్నాడు. వివరాలు తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థి ఆత్మ హత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# టీయూ డబ్ల్యు జే హెచ్ -143 జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 18: టియూడబ్ల్యూజే హెచ్ 143జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ , ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ఆయన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్ , కోశాధికారిగా కటుకం రాజేశ్ , ఉపాధ్యక్షులుగా కాటం నాగారాజు , నేరెళ్ల సుభాష్ , కనుక సంజీవ్ , కల్వకొట చంద్ర ప్రకాశ్ , అర్గనైజింగ్ సెకరెట్రీగా తోకల పవన్

గాంధారీ రాజేంధర్ , సామల్ల శ్రీనివాస్ , బొద్దురి సతీష్

సహాయ కార్యదర్శిగా యండీ సాజీద్ , గంట శ్రీనివాస్ ,

నోముల నర్సింహారెడ్డి , ఎండీ హైమద్ ప్రచార కార్యదర్శిగా రుద్ర రాంప్రసాద్ , శికారి గోపి , సంయుక్త కార్యదర్శిగా నాంద్యాడపు శ్రీనివాస్ , బెజ్జారపు నవీన్

కార్యవర్గ సభ్యులుగా జిల్లా శ్రీనివాస్ , అడేపు ఆశోక్ ,

వేముల పరంధాంలు , ఎండీ ఫిరోజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శికారి రామకృష్ణ తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు....

# మంచిర్యాల జిల్లాలో ఒకే రోజు ఏసీబీ చిక్కిన ఇద్దరు అధికారులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 18.ఒకే రోజు రెండు చోట్ల దాడులు నిర్వహించారు. రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఈ ఇద్దరూ కూడా కార్మిక శాఖ అధికారులు కావడం గమనార్హం. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఓ అవినీతి అధికారి ఏసీబీకి చిక్కారు. రూ.50 వేలు లంచం తీసుకుంటూ అసిస్టెంట్ లేబర్ అధికారి రామ్మోహన్ పట్టుబడ్డారు. డీఎస్పీ మధు ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది. బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారి కార్యాలయం పై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఇక్కడ ఓ మహిళ వద్ద నుండి రూ.30 వేలు లంచం తీసుకుంటుడగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్యను పట్టుకున్నారు. ఈ మేరకు రెండు చోట్ల ఏసీబీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.


RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కేటీఆర్ నీ మాయ మాటలు పిచ్చి వాగుడు ప్రజలు నమ్మరు

మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ వాస్తవాలను దాచిపెట్టి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నావు.ఇది ప్రజా ప్రభుత్వం, ఇక్కడ ప్రజాపాలన నడుస్తుంది.ఉనికిని చాటుకోవాలన్న తపన తప్ప నీకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యంకాదు.ముఖ్యమంత్రిపై,ప్రభుత్వంపై,మా జిల్లా మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు మానేసి,దమ్ముంటే నీ తండ్రిని తీసుకుని అసెంబ్లీకి వచ్చి వాదనలు వినిపించాలి.తెలంగాణకు ద్రోహం చేసి, మళ్లీ సిగ్గులేకుండా ఆరోపణలు చేస్తున్నావు.విజ్ఞులైన తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా ఖమ్మం జిల్లా ప్రజలు నీకు,నీ పార్టీ కి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.





# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన చెక్కును బీఆర్ఎస్ కార్యకర్తకు అందించిన ఎమ్మెల్యేలు

మన సాక్షి గొంతుక కోరుట్ల జులై 18: చొప్పదండి నియోజవర్గం మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన క్యాతం శ్యామ్ సుందర్ రెడ్డి అనే ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ కార్యకర్తకు మెదడులో రక్తం గడ్డ కట్టిందని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకు వెళ్ళిగా ....ఆయనే స్వయంగా శ్యామ్ సుందర్ రెడ్డి క్యాతంకు ఫోన్ చేసి ధైర్యం చెప్పి, కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ ద్వారా యశోదా హాస్పిటల్ లో వైద్యం చేయించారు. వైద్యం అనంతరం ఖర్చుల కోసం కూడా కేసీఆర్ కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ద్వారా చెక్కు పంపగా శుక్రవారం రోజు రాంపూర్ గ్రామనికి వెళ్లి బాధిత కుటుంబానికి చెక్కును అందించారు..